తే : 04.01.2020

మదింపు : తెలుగు - 1

# ప్రగతి సాధన మదింపు
# పరీక్ష 2019-20

సమయం : 8.45 - 10.00

గరిష్ఠ మార్కులు : 25 మా

1 నుండి 5 పాఠాలు

**క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయుము** **4 మార్కులు**

1. శివరాజంతట మేల్ముసుంగు దెరలో - స్నిగ్ధాంబుద ఛ్ఛాయలో
నవసౌదామిని బోలు నా యవన కాంతా రత్నమున్ భక్తిగొ
రవముల్ వాఱగ జూచి పల్కె "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు, మాతా! తప్పుసైరింపుమీ!"

(లేదా)

వడిగొని తేకులుప్పతిల వాలిన కేసరముల్ దలిర్ప బు
ప్పొడి దలమెక్కి తేనియలు పొంగి తరంగలుగా జెలంగి పై
బడు నెలదేటిదాటులకు బండవులై నవసౌరభంబు లు
గ్గడువుగ నుల్లసిల్లె ఘన కైరవషండము నిండువెన్నెలన్

**క్రింది పరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబిమ్ము** **4×1=4 మార్కులు**

యవన పుణ్యాంగనామణి వగుదుగాక
హైందవులపూజ తల్లియట్లందరాదె?
నీదు రూపము నాయందు లేదయైన
గనని తల్లివిగా నిన్ను గారవింతు

2. శివాజీ యవన కాంతతో ఎవరి పూజను స్వీకరించమన్నాడు?
3. శివాజీ యవన కాంతను ఎలా గౌరవించాడు?
4. ఈ పద్యం ద్వారా శివాజీలో మీకు కనిపించిన గొప్ప గుణమేది?
5. ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**క్రింది ప్రశ్నలకు 4 వాక్యాలలో సమాధానం రాయండి.** **3 ×2 =6**

6. "వ్యాసం" ప్రక్రియను వివరించండి.
7. గ్రామోద్ధరణం గురించి రచయిత ఏం చెప్పాడో రాయండి?
8. స్వభావోక్తి అలంకార లక్షణాన్ని రాసి, ఉదాహరణను ఇవ్వండి.

**క్రింది ప్రశ్నలలో ఒక దానికి 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి** 1 ×4 = 4

9. శివాజీ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి (లేదా) ధనమునకు గల ప్రాధాన్యతను గురించి చూడాకర్ణుడేమన్నాడో వివరించండి.

కింది పద్యపాదాలలో ఒక దానికి గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి, ఏ పద్యపాదమో తెలిపి, యతి ప్రాసలను రాయండి

1 ×4 = 4

10. అనలజ్యోతుల నీపతివ్రతల బాపాచారులై డాయు భూ (లేదా) సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమి గాలమ

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** **6 ×1/2 =3**

11. ఆకాశంలో <u>అంబుదము</u>లు దట్టంగా అలముకొన్నాయి.- గీతగీచిన పదానికి అర్థాన్ని రాయండి.
12. ఆంధ్రప్రదేశ్ యశస్సు దశదిశలా వ్యాపించాలి. ఆ ఖ్యాతి సాధించడం మనందరి కర్తవ్యం - ఈ వాక్యాలలోని పర్యాయ పదాలను గుర్తించి విడిగా రాయండి.
13. **"<u>స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు</u>"** - అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.
14. రైతులు <u>నిత్యము</u> కష్ట ఫలం పైనే ఆధారపడతారు - గీత గీసిన పదానికి వికృతి రాయండి.
15. రవికి <u>మీగడ</u> అంటే చాలా ఇష్టం- గీత గీచిన సంధి పదాన్ని విడదీయండి.
16. <u>సింహపురి పట్టణం</u> కళాకారులకు పుట్టినిల్లు - గీత గీచిన పదం ఏ సమాసమో రాయండి.